

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కందుకూరు వైసీపీలో అనిశ్చిత

**కందుకూరు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త** కందుకూరు వైసీపీలో అని నెలకొంది. సిట్టింగ్ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని కాదని గూడూరు ప్రాంతానికి చెందిన కటారి అరవిందయాదవ్‌కు ఇక్కడ పార్టీ బాధ్యతలు అప్పచెప్పడంతో ఆ పార్టీలో గందనగోళం ఏర్పడింది. 10రోజుల క్రితం అరవిందయాదవ్‌కు బాధ్యతలు అప్పజెబుతూ వైసీపీ అధిష్టానం ఆదేశించానా ఆమె ఈనాటి వరకు కందుకూరు రాలేదు దీంతో ఆ పార్టీ క్యాడర్‌లో అయోమయం ఏర్పడింది. ఉన్నవారిని పక్కనపెట్టి అవకాశం దక్కినవారు రాకపోవడంతో వైసీపీ కార్యకర్తలు అభద్రతా భావనకు లోనైయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇక్కడ ఆ పార్టీలో, అందునూ ఎన్నికలకు ముందు ఇలాంటి పరిస్థితి ఏర్పడటం వైసీపీ కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. మాజీమంత్రి, ప్రస్తుతశాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి కుటుంబం 6దశాబ్ధాలుగా ఇక్కడ రాజకీయం చేస్తున్నారు, వర్గ రాజకీయాలకు పెట్టింది పేరుగా ముద్రపడిన కందుకూరులో వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆయనను కాదని ఇతరులకు అవకాశం కల్పించారని విషయం చెబుతున్నా కొత్తవారు ఇక్కడికి రావాలంటే వెనకా, ముందు ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి సొంతవర్గం ఉంది, ఈ నాలుగేళ్లలో ఆయన అటు ప్రజలతోపాటు ఇటు ప్రతిపక్షపార్టీవారితో కూడా సన్నిహిత సంబంధాలు వ్యక్తిగతంగా నెలకొల్పుకుని మనన్నలు పొందారు. ఈ దశలో మరో 15రోజుల్లో ఎన్నికల హడావుడి వస్తున్న సందర్భంలో వైసీపీ అదిష్టానం మహీధర్‌రెడ్డిని కాదని, సుదూర ప్రాంతానికి చెందిన బిసి అభ్యర్ధిని తెరపైకి తీసుకుని రావడం జరిగింది. ఇంతవరకు వారు ఎవ్వరూ కందుకూరువైపు రాకపోవడంతో వైసీపీ క్యాడర్‌లో ఆయోమయం నిలకొంది. మరోవైపు సింగరాయకొండ మండలం పాకల గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒక ఎన్ఆర్ఐని పార్టీలోకి తీసుకుని ఆయనను కందుకూరు నుండి పోటీభరిలో దింపాలని ఇటీవల వైసీపీ అధిష్టానం ఆలోచిస్తున్నట్లు సమాచారం. దీంతోపాటు కనిగిరి ప్రస్తుత శాసనసభ్యుడు బుర్రా మధుసూధన్‌యాదవ్‌ను నిలబెడితే కందుకూరులో ఎలా ఉంటుందని ఆరాతీస్తున్నారు. ఈ గందరగోళం మధ్య ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి తన క్యాడర్‌తో పలు సమావేశాలు నిర్వహిస్తూ, తనపనితాను చేసుకుపోతున్నారు. మరోవైపు టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటి ప్రచారం చేస్తూ ఎన్నికల వేడిని రగిలించారు. రాబోయే ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ క్యాడర్‌ను సిద్ధం చేశారు. అయితే ఇదే సమయంలో వైసీపీలో ఈ అనిశ్చత ఏనాటికి తొలగుతుందోనని కార్యకర్తలు వేచిచూస్తున్నారు.

## రాష్ట్రరవాణాశాఖ టెక్నికల్ అఫీసర్స్ అసోసియేషన్‌లో జిల్లా అధికారులకు పదవులు



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి26, ప్రభాతవార్త** విజయవాడలో రాష్ట్రరవాణాశాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నుకున్న నూతన కమిటీలో జిల్లా అధికారులకు పదవులు లభించాయి. నెల్లూరు జిల్లా రాష్ట్రరవాణాశాఖ సాంకేతిక అధికారులు సంఘ అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి వై.వి పూర్ణచంద్రరావు, సలహాదారుగా కందుకూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి షేక్.మొహ్మద్ రఫీలు ఏకగ్రీవంగా నామినేట్ చేయబడ్డారు. జోనల్ స్థాయిలో రాష్ట్ర 3వ జోన్ సెక్రటరీగా నెల్లూరు మెటార్ వాహనాల తనిఖీ అధికారి కార్తీక్ పవన్‌కుమార్, జిల్లా ప్రతినిధిగా సహాయమోటార్ వాహనాల తనిఖీ అధికారి జి.రఘువర్ధన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో డిటిసి చందర్ ఏకగ్రీవంగా ఎన్నికై సభ్యులని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్డీవో ఇంచార్జ్ కొర్రపాటి మురళీమోహన్, కావలి ఆర్డీవో సుధాకర్‌రెడ్డి, మెటార్ వాహనాల తనిఖీ అధికారి బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.

## స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి26, ప్రభాత వార్త** ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన వేదికను నెల్లూరు నగరకార్పొరేషన్ కార్యాలయంలో డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించారు. అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిష నర్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎక్కువ వినతులు అందుకున్నామ ని, మురు గుకాలువల, డ్రైనేజీ సౌకర్యాలు, మంచి నీటి సమస్యలు, కల్వర్టులు, నూతన రోడ్ల నిర్మాణం, గృహ సదుపాయం, రెవెన్యూ , హెల్త్, ప్లానింగ్, వంటి అంశాలపై స్పందన వేదికలో అందుకున్న వినతి పత్రాలల్లోని సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని సంబంధిత విభాగ అధికారులను ఆదేశించారు. స్పందన పరిష్కారాలపై ప్రతి శుక్రవారం సమగ్ర నివేదికలను అందించాలని సూచించారు, స్పందన కార్యక్రమంలో భాగంగా విభాగాల వారీగా అందిన అర్జీలు రెవెన్యూ-2, ఇంజనీరిం గ్-6, ప్లానింగ్-4, హౌసింగ్-6, హెల్త్-2, ఎస్టాబ్లిష్‌మెంట్ 1 మొత్తం 21వినతులు స్పందనలో అందుకున్నారు. అందుకున్న వినతులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సూచించారు. స్పందన వేదికలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఒక్కసీటైనా జనసేనకు ఇవ్వాల్సిందే



**నెలూ ్లరు, ఫిబ్రవరి26 ప్రభాతవార్త-విద్య** జిల్లాలో జనసేన పార్టీకి ఒక్క సీటుకూడా కేటాయించకపోవడాన్ని నిరశిస్తూ సోమవారం జనసేన పార్టీ కార్యకర్తలు మినిబైపాస్‌లో రాస్తారోక్కో, ధర్నాందోళణలను నిర్వహించారు. ట్రాఫిక్‌ను ఆపిసేని తమ పార్టీకి ఒక్క సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆందోళణ చేస్తున్న పార్టీ కార్యకర్తలను ఆపార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులు వారించి ఆందోళణు విరమింప చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి విలేకరులతో మాట్లాడుతు గత అనేక సంవత్స రాలుగా జనసేన పార్టీకోసం అహర్నిశలు పాడుపడ్డామన్నారు. నిత ్యం ప్రజల్లో ఉంటూ స్థానిక సమస ్యలను తెలుసుకుంటూ నగరం, రూరల్‌లో డోర్ టూ డోర్ క్యాంపెయిన్ నిర్వహించటం జరిగిందన్నారు. పార్టీ కష్టకాలంలో క్యాడర్‌కు అండగా ఉంటూ దైర్యం చెప్పామని, ప్రస్తుతం ఉమ్మడి అభ్యర్థుల జాబితాలో జిల్లాలో జనసేనకు ఒక్క సీటుకూడా కేటాయించకపోవటం దారుణమన్నారు. దీంతో జిల్లాలోని జనసేన పార్టీ క్యాడర్‌మెత్తం డీలా పడిపోయిందన్నారు. తమకు జిల్లాలో ఒక్క సీటు కూడా కేటాయించకపోతే సేహదర్మం కుదరదని, ఓట్లను అడిగే పరిస్థితి ఉండదన్నారు. తమను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలను కాపాడుకునేందుకు, పార్టీలో జిల్లాల్లో సజీవంగా ఉండాలంటే తమకు సీటు కేటాయించి తీరాలని కోరారు. నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుయబాబు మాట్లాడుతు తమకు సీటు కేటాయింపుల విష్టం అధ్యక్షులు మరో మారు పునరాలోచింకుకోవాలన్నారు. జిల్లాలో ఒక్క సీటు కూడా లేకపోతే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పార్టీ కేడర్‌లో నిరాశలను తొలగిచేందుకు నేడు సుమారు 500మంది పార్టీ క్యేడర్‌లో మంగళగిరిలోని పార్టీ ప్రధాన కారా ్యలయానికి ర్యాలీగా వెల్లి అధినేత పవన్‌కళ్యాణ్ కు కలిసి తమ వేదనను వివరించనున్నానమని స్పష్టంచేశారు. కార్యకర్తలు ఎవ్వరు నిరుత్సా హ పడకూడదని, సీటు సాధించుకుని నగరానికి తిరిగి వస్తామని వారుహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలీయా, రమణ, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు అంతర్‌జిల్లా ల దొంగల అరెస్ట్



**మర్రిపాడు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సుమారు 30కేసుల్లో సంబంధం ఉన్న నలుగురు అంతర్ జిల్లాల దోపిడీ దొంగలను మర్రిపాడు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. మర్రిపాడు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆత్మకూ రు సిఐ టి.వేణు ఇందుకు సంబంధిం చిన వివరాలను వెల్లడించారు. ఈదొంగల నుంచి 4సవర్ల బంగారం, ఒక హోండా సిటీ కారు, రెండు స్పాన ర్లు, రెండు రాడ్‌లను స్థానిక ఎస్ఐ విశ్వనాథరెడ్డి సారధ్యంలోని పోలీస్ బృందం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మర్రిపాడు మండల కేంద్రంలో ఈనెల 22న లక్ష్మి అనే మహిళ టీస్టాల్ నిర్వహిస్తుండేది. ఈ టీస్టాల్‌కు అదే రోజు రాత్రి 10గంటల సమయంలో నలుగురు వ్యక్తులు టీ తాగేందుకు వచ్చి అనంతరం ఆమె మెడలో ఉన్న లక్షా 80వేల రూపాయల విలువ చేసే 4సవర్ల బంగారు వస్తువులను దొంగలించారు. ఈమేరకు లక్ష్మి మర్రిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈఫిర్యాదు మీద ఎస్ఐ విశ్వనాథరెడ్డి జిల్లా ఎసీ ్ప తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు డియస్పీ కోటారెడ్డి పర్యవేక్షణలో ఈ కేసును వేగవంతంగా దర్యాప్తు జరిపారన్నారు. సెల్‌ఫోన్‌లు టవర్ సిగ్నల్స్ ఆధారంగా చోరీకి పాల్పడిన నలుగురిని గుర్తించారు. రాజమండ్రి, గుంటూరు ప్రాంతాలకు చెందిన శేషబాబు, నాగసాయి, చంద్రమౌళి, దుర్గారావు అనే నలుగురుని గుర్తించారన్నారు. వీరు తూర్పు, పశ్చిమగోదావరి, గుంటూరు జిల్లాల్లో శేషబాబు మీద 30కేసులు, చంద్రమౌళిమీద 1, దుర్గారావ్‌మీద గంజాయికేసు నమోదై ఉన్నట్లు పోలీసు శాఖ ద్వారా సమాచారం సేకరించామన్నారు. సోమవారం మండల పరిధిలోని చుంచులూరు క్రాస్ రోడ్డు వద్ద వీరు అనుమానాస్పదంగా తిరుగుతుండగా గుర్తించి పట్టుకున్నామన్నారు. ఈమేరకు వీరి నుండి 4సవర్ల బంగారం, కారు, దొంగతనానికి ఉపయోగించే వస్తువులను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామన్నారు. వీరిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మర్రిపాడు ఎస్ఐ విశ్వనాధరెడ్డిని, పోలీసులను ఎస్పీ తిరుమలేశురెడ్డి, డియస్పీలు కోటారెడ్డిలు ప్రత్యేకంగా ప్రశంసించి అభినందించారని సిఐ వేణు తెలిపారు.

## నారాయణ, అబ్దుల్‌అజీజ్‌లను కలిసిన వీపిఆర్

**నెల్లూరు ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ మెడికల్ కళాశాలా ప్రాంగణంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణని ఆయన నివాసంలో నారాయణ, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌లను సోమవారం మర్యాదపూర్వకంగా రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కలిశాడు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి నారాయణ, అజీజ్‌లు పూలబొక్కేలను అందచేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు జిల్లాలోని రాజకీయాలపై కూలంకషంగా చర్చించుకున్నట్లు సమాచారం. త్వరలోనే చంద్రబాబునాయుడు సమక్షంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టీడీపీలో చేరుతున్న దృష్ట్యా ఆ ఏర్పాట్లను గురించి కూడా చర్చించినట్లు సమాచారం, ఈ కలయికలో ఆయనతోపాటు నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ ఉన్నాడు.

## వచ్చేది మన ప్రభుత్వమే



మనుబోలు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త 2024లో జరగనున్న ఎన్నికల్లో వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్యాలెట్ బ్యూరో సభ్యులు, మాజీ వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కట్టువపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని అక్కడ జరిగిన సభలో ఆ గ్రామ టీడీపీ నాయకులు సన్నారెడ్డి నందగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రసంగించారు. ఈసందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ పొలనకుదురు గ్రామానికి రూ.2.50కోట్లు, కట్టువపల్లికి రూ.1.50కోట్లు, చెరువులకు చెయిక నిధులు తాను మంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే కట్టువపల్లి బైపాస్ రోడ్డుకు రూ.30లక్షలతో సిమెంటు రోడ్డు మంజూరు చేశానని, ఊరిలో అన్ని ప్రాంతాలకు సిమెంటు రోడ్లు, పేదవాడి ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ప్రతి వీధిలో ఎల్ఈడీ వీధి దీపాలు వెలిగించానని సోమిరెడ్డి చెప్పారు. అలాగే తెలుగుగంగ జలాశయం నుండి ఒకటిన్నర టీఎంసీ ఉన్న సాగునీటి హక్కును రెండున్నర టీఎంసీకి తెచ్చి మనుబోలు మండల ఆయకట్టు రైతులకు తాగునీటి మీద ఒక టీఎంసీ అదనంగా పెంచానని తెలిపారు. అయితే ఇప్పటి వ్యవసాయ మంత్రి మొదటి పంటకు నీరిచ్చేది లేదని, ఫిబ్రవరిలో 4.4 టీఎంసీలు తాగునీటికి ఇస్తామని రైతులకు సాగు నీరు ఇవ్వకుండా పరిశ్రమలకు రెండున్నర టీఎంసీని ఇచ్చే విధంగా అజెండాలో పొందుపరిచారని సోమిరెడ్డి గుర్తు చేశారు. ఆనాడు జరిగిన ఐఏబీ మీటింగ్‌లో కలెక్టర్, మంత్రి ఈ అజెండాను ప్రకటిస్తే తాను రైతు నాయకులు రామకృష్ణయ్యను మీటింగ్‌కు పంపి రైతులకు ఒకటిన్నర టీఎంసీ మొదటి పంటకు నీరు ఇవ్వాలని ఆందోళన చేసి తాగునీరు తెచ్చుకోగలిగామని సోమిరెడ్డి చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తాను చేసినన్ని అభివృద్ధి పనులు ఎవరు చేయలేదని కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పడంపైన సోమిరెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో 83 మంది దళితులను జైలుకు పంపించారని, ఇద్దరు ముస్లింలను ఎస్పైల చేత కొట్టి చంపించాడని, ఒక గిరిజనుడిని వికలాంగుడిగా మార్చాడని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ ఎమ్మెల్యే ఈ విధంగా చేయలేదని సోమిరెడ్డి విమర్శించారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత సర్వేపల్లి నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో రూ.150కోట్ల పనులు జరిగినట్లు బిల్ చేసుకున్నారని, రేపు మన ప్రభుత్వం వస్తే ఎక్కడ జరిగిందో చెక్ చేసుకోవాలని సూచించారు. తనకు టికెట్ వస్తుందో రాదో నని కాకాణి మాట్లాడాడని, దానికి నేను కౌంటర్ ఇచ్చానని చెప్పారు. అయితే మంత్రి కాకాణి దెబ్బకు ఇప్పటికే ఆరు మంది ఎమ్మెల్యేలు పార్టీలు మారిపోయారని, ఇద్దరు ఎంపీలు వైకాపా పార్టీని వదిలారని విమర్శించారు. కనుపూరు కాలువ, నక్కల కాలువ, చిన్న ఆకు పూడిక తీయకుండా రూ.40 కోట్లు తినేశారని సోమిరెడ్డి ఆరోపించారు. పనికి ఆహారం పథకంలో ఎలాంటి పనులు చేయకుండా కోట్లు తినేశారని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ ఆరు పథకాలను సభలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ టీడీపీ నేత సన్నారెడ్డి నందగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో టీడీపీ ప్రభుత్వంలోనే అనేక అభివృద్ధి పనులు చేసుకున్నా మని చెప్పారు. ఆనాడు మంత్రిగా ఉన్న సోమిరెడ్డి కృషి వల్ల వాటిని మనం చేసుకోగలిగామని ధన్యవా దాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి సమక్షంలో 30మంది వైకాపాను వీడి టీడీపీలో చేరారు. ముందుగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గ్రామంలోకి రాగానే నందగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఊరిలో భాగా పొద్దు పోయే వరకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పర్య టించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ టీడీపీ నాయకులు డి.వెంకట శేషారెడ్డి, వై.మహేం ద్ర(చిన్న), పిడూరు మల్లిఖార్జునరెడ్డి, దువ్వూరు పోలిరెడ్డి, పి.శ్రీనివాసులురెడ్డి, గిద్దలూరు చిన్న రవణమ్మ, జోగి జయ చంద్ర, ఏ.శ్రీనివాసులు, తలారి శ్రీనివాసులు, వై.శ్రీనివాసులు, తెలుగుదేశం మండల అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, టీడీపీ సీనియర్ నా యకులు పొన్నూరు రామకృష్ణయ్య, జిల్లా కార్యదర్శి నూనె లక్ష్మయ్య, కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ వద్దినేని మస్తాం నాయుడు, పచ్చిపాల రామిరెడ్డి, ఏలూరు కోదండ రామిరెడ్డి, పి.రామ్‌మోహన్‌రెడ్డి, ఎస్‌కే అమీర్ భా షా, టి.ఆంజనేయులు, కసిరెడ్డి సునీల్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి, మేదరమెట్ల హనుమంతునాయుడు, పలగాని బాబురెడ్డి, ఎన్.సుధాకర్‌రెడ్డి, రాయపనేని కిరణ్‌కు మార్, శివుడు రాజాగౌడ్, ఎస్.వెంకటరమణయ్య, సర్వేపల్లి నియోజకవర్గ శాలివాహన అధ్యక్షులు చల్లగిరి ప్రసాద్, సర్వేపల్లి శివకుమార్, ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

## విశ్వసనీయతకు నిలువుటద్దం సిఎం జగన్



**ఆత్మకూరు ,ఫిబ్రవరి26, ప్రభాతవార్త :** మండలంలోని నబ్బీనగరం, పమిడిపాడు, మురగళ్ళ గ్రామాల్లో సోమవారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయీభవ యాత్ర కార్యక్రామన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి స్థానిక ప్రజా ప్రతినిధులు , నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానికంగా ఉన్న ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి విజయీభవ యాత్రను కొనసాగించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో ముఖా ముఖి మాట్లాడారు. గతంలో వందల హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ప్రతిపక్ష పార్టీ జగనన్నను ఒంటరిగా ఎదుర్కోలేక పొత్తులతో మళ్ళీ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని వారి మాటలు, హామీలు ఎన్నికలు జరిగిన మరుసటి రోజే మర్చిపోతారన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు. సచివాలయాల వారీగా నిధులు కేటాయిస్తూ ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేశారని, ప్రజలకు డిబిటి, నాన్ డిబిటిల రూపంలో కోట్లాది రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. మురుగళ్ళ, పమిడిపాడు, నబ్బీనగరం గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అందించారని సంక్షేమాభివృద్ధిఇ కోసం 6.78కోట్లు డిబిటి, నాన్ డిబిటిల రూపంలో అందజేశారన్నారు. వైఎస్ఆర్ జలకళ ద్వారా 36బోర్లు మంజూరు చేశారని ఇందుకోసం 43.20లక్షలు ఖర్చు చేశారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 16లక్షల రూపాయల అభివృద్ధి పనుల కోసం అందజేశారన్నారు. తిరుమల, తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ గద్వారా దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని రానున్న రోజుల్లో ఆయా గ్రామాలకు చేయబోయే అభివృద్ధిని కూడా ప్రజలందిరికీ తెలిసేలా గ్రామ సెంటర్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల అనంతరం అ పనులన్నింటిని పూర్తిచేస్తామన్నారు. పమిడిపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నిర్మించిన సిసి రోడ్, సైడ్ డ్రైన్ల నిర్మాణాలు, జలజీవన్‌మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన ప్రతి ఇంటికి పైప్‌లైన్ నిర్మాణం, విస్తరణ పనులను ఎమ్మెల్యే మేకపాటి లాంచనంగా ప్రారంభించారు. నబ్బీనగరంలో గ్రామకొలను నిర్మాణం పూర్తికావడంతో ప్రారంభోత్స వం నిర్వహించారు. మురుగళ్ళలో 20.80లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ విలేజ్‌క్లినిక్‌తోపాటు సుమారు 40లక్షలతో నిర్మించిన సిసిరోడ్డు, సైడ్ కాలువల నిర్మాణాలు పలు అభివృద్ధి పనులు పూర్తి కావడంతో వాటిని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ వింజం దొరసానమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మాణం చేపట్టిన కళ్యాణమండపాన్ని ఆయన ప్రారంభించారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు లక్ష్యం కంటే అధికంగా మంచి చేశామని , సంక్షేమ పథకాలను అందించామని, సంక్షేమ ప్రభుత్వ కొనసాగింపు కోసం ప్రజలంతా వైఎస్ ఆర్‌సిపిని ఆశీర్వదించాలని కోరారు. జగనన్న అందరివాడని, ఆయన మనం కోరుకోకుండానే అనేక సంక్షేమ పథకాలను అందించారని ఆయన కోరుకుంటున్నట్లు 175 కు 175 స్థానాల్లో వైసిపి అభ్యర్థులు విజయం సాధించేలా ఆశీర్వదించాలనికోరారు.

## హత్యకు దారి తీసిన అక్రమ సంబంధం




**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** నెల్లూరు నవాబు పేట పోలీసు స్టేషన్ పరిధిలోని రామచంద్రాపురం వద్ద ఈనెల 18న జరిగిన మరుపూరు పెంచల ప్రసాద్(35) హత్య కేసును వారం రోజుల వ్యవధిలో పోలీసులు చేధించగలిగారు. మృతుడి భార్య అక్రమ సంబంధం కారణంగానేఈ హత్య జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ సంఘటన సంబంధించిన వివరాలను నెల్లూరు నగర డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి సోమవారం తన కార్యాల యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు స్థానిక నవాబుపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఈనెల 18న పెంచల ప్రసాద్ అనే యువకుడిని అతని ఇంటిలోనే అత్యంత కిరాతకంగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కిరాతకంగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు కిరాతంగా హత్య చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న నవాబుపేట సీఐ బాబి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. మృతుడి భార్య సుహితకు స్థానిక రామచంద్రపురంకు చెందిన పెరుమాళ్ళ పెంచల ప్రసాద్ అలియాస్ వరకు అక్రమ సంబంధం ఉంది. ఇతను గతంలో మృతుడైన పెంచల ప్రసాద్‌కు మంచి స్నేహితుడు. తన భార్యతో సన్నిహితంగా మెలుగుతున్న ప్రసాద్ గతంలో పలు మార్లు పెంచల ప్రసాద్ హెచ్చరించడం జరిగింది. అలాగే ఫోన్లో తరచూ పెంచల ప్రసాద్‌తో చాటింగ్ చేస్తున్న సుహితను కూడా హెచ్చరిస్తూ ఇంట్లో ఘర్షణకు దిగుతుండేవాడు. దీంతో ఎలాగైనా పెంచల ప్రసాద్ అడ్డు తొలగించుకుని ఇద్దరు సంతోషంగా జీవించవచ్చుననే దురాలోచనతో పథకం రూపొందించారు. ఈ క్రమంలో ఈనెల 18న అర్ధరాత్రి ప్రసాద్ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ప్లాన్ ప్రకారం సుహిత తలుపు గడియ పెట్టకుండా ఇంట్లో ఉంది. ఆమె ప్రియుడైన పెంచల ప్రాద్‌తో పాటు అతని స్నేహితులు సుర్ల సాగర్ ఇనుకుర్తి వెంకట సాయి, పడిక మనోహర్, వేలు లివింగ్ స్టన్, పసుపులేటి పెంచలయ్య బొగ్గవరపు నాగేంద్రబాబు, నిరీక్షన్‌లు ఇంట్లోకి ప్రవేశించి పెంచల ప్రసాద్‌ను విచక్షణ రహితంగా నరికి చంపారు. ఈ సంఘటనపై తన భర్తను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారంటూ మృతుడి భార్య సుహిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంపిన కేసులో దోషులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచనలతో సీఐ బాబి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసును లోతుగా దర్యాప్తు చేయగా మృతుడు పెంచల ప్రసాద్ భార్య పొంతన లేని సమాధానం చెప్పడంతో సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను పట్టుకుని విచారించి కేసు చేధించగలిగారు. నిందితుల్లో మృతుడి భార్య సుహిత, నిరీక్షణ్, పట్టుకోవాల్సి ఉందని, వారిలో ఉన్న వారిని త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు. ఎటువంటి ఆధారాలు లేని కేసును ఆదారాలతో సహా త్వరితగతిన చేధించిన నవాబుపేట పోలీసు స్టేషన్ సీఐ బాబితో పాటు సిబ్బందిని నగర డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి అభినందించారు.

## పార్టీ సింబల్ పైనే పోటీ చేస్తా...ఇవే నా చివరి ఎన్నికలు!

### కిక్కిరిసిన అభిమానుల మధ్య గొంతు విప్పిన కాటంరెడ్డి



**అల్లూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో పార్టీ సింబల్‌పైనే పోటీ చేస్తా, ఇవే నా చివరి ఎన్నికలు అంటూ మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి భావోద్వేగంతో చేసిన ప్రసంగం అందరి కళ్లు చెమర్చాయి. అల్లూరులోని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి నివాసంలో తన అనుచరులతో సోమవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. వేలాది మంది అభిమానులతో ఈ సమావేశం కిక్కిరిసిపోయింది. అభిమానులు వారి హృదయాలలో వున్న అభిమాన విషయాల్ని సభ ముందుంచారు. ఎంతో మంది ఆవేశపూరితంగా మాట్లాడారు. విష్ణన్న మీరు ఏ నిర్ణయం తీసుకుంటే శిరోధార్యంగా భావిస్తూ మీ వెంటే నడుస్తాం అన్న నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తింది. అనంతరం కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి మాట్లాడారు. దాదాపు 40 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నానన్నారు. రెండు రోజులలో తన నిర్ణయం అధికారికంగా ప్రకటిస్తానన్నారు. ప్రాంతీయ పార్టీ నుంచి పోటీ చేస్తానన్నారు. పోటీ మాత్రం అనివార్యమన్నారు. దీంట్లో రెండో నిర్ణయం లేదన్నారు. ఎంతోమంది నేతలు తనతో మాట్లాడుతున్నారన్నారు. ఏ పార్టీ నుంచి పోటీ చేస్తానన్న విషయం ఈ రెండు రోజులలో తేల్చి చెబుతానన్నారు. అంతవరకు తన అభిమానులు గడువు ఇవ్వాలన్నారు. కావలి నియోజకవర్గం నుంచే అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు. వేలాది మంది మత్స్యకారులు, అభిమానులు తరలిరావడంతో ఆ ప్రాంతం విష్ణు నామస్మరణతో మారుమోగింది. అల్లూరులో కాటంరెడ్డి చేసిన ప్రసంగం జిల్లాలో దుమారైంది. టిడిపి పార్టీకి 1వ తేది రాజీనామా చేస్తానని ప్రకటించడం, అందునా ప్రాంతీయ పార్టీ నుంచి పోటీ చేయడం ఖాయమని చెప్పడంతో వైసిపి శ్రేణులలో కలవరం మొదలైంది. ఏ నోట విన్నా విష్ణు చేసిన ప్రసంగమే తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ సమావేశంలో బోగోలు, అల్లూరు, కావలి, కావలి రూరల్, బుచ్చి, కొడవలూరు మండలాల్లోని కాటంరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాటంరెడ్డి ముఖ్యఅనుచరులు గోసల గోపాలరెడ్డి, శరత్‌చంద్రారెడ్డి, అనంతరాజు బాలకృష్ణంరాజు, ఎర్రటపల్లి శేఖర్‌రెడ్డి, అనుమాలశెట్టి శివకుమార్, మాధవరావు, వెంకయ్య, పాపనబోయిన రత్తయ్య, కాటంరెడ్డి అభిమానులు ఆయన చేసిన సేవలు కొనియాడారు.

## సున్నా వడ్డీ పంట రుణాలు జాబితా ప్రదర్శన



**సైదాపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** సైదాపురం మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో సున్నా వడ్డీ పంట రుణాల జాబితా ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయాధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని గులించర్ల, చాగణం గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలను ఆమె సోమవారం పరిశీలించి చాగణం ఆర్‌బీకేలో రైతుల జాబితాను ప్రదర్శించి రైతులకు అవగాహన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ, ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి లక్ష లోపు పంట రుణం తీసుకుని సంవత్సరం లోపు రుణం కట్టేసిన రైతులకు 4శాతం వడ్డీ, వారి వ్యక్తిగత ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఈనెల 28వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో 150 మంది లబ్దిదారులకు గాను రూ.4,39,650 లు సున్నా వడ్డీ నగదు వారి యొక్క ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం



**ఉలవపాడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 554 రైల్వే స్టేషన్ల పునరా అభివృద్ధికి మరియు 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు అండర్ పాస్ బ్రిడ్జిలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు మరియు జాతికి అంకితం కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం ఉలవపాడు మరియు సుబ్బరాయుడు సత్రం గ్రామానికి అనుసంధానంగా రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం రైల్వే ఉన్నతాధికారులతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు, సింగరాయకొండ, ఉలవపాడు బీజేపీ నాయకులు ఉలవపాడు హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ నాయకులు మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌లు ఆధునీకరణలో భాగంగా ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాల గురించి అండర్ పాస్ బ్రిడ్జిల వల్ల ప్రజల రాకపోకలకు సులభతరంగా ఉంటుందని అత్యాధునిక పరిజ్ఞానంతో రైల్వే ముందంజలో ఉందని సౌకార్యలలో సుఖ ప్రయాణాలు చేసే విధంగా ప్రయాణికులకు రైల్వే తోడ్పడుతుందని ఈ అండర్ పాస్ బ్రిడ్జిల వలన ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ఈ అండర్ పాస్ బ్రిడ్జిలలో నీరు నిలవ లేకుండా తగు జాగ్రత్తలతో మోటార్లు సహాయంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్ధినులకు ప్రజా నాయకులచే బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్ ఎస్ఎస్ఈ పీ వే కావలి ఆర్.నాగరాజు, ఎస్ఎస్ఈ వర్క్ కావలి, అశోక్ ఎస్ఎస్ఈ పి వే ఉలవపాడు, శివనాగేశ్వరరావు ఎస్ఎస్ఈ సింగరాయకొండ, ఆంజనేయులు ఎస్ఎస్ఈ సింగరాయకొండ, ఉలవపాడు సర్పంచ్ మానికల నాగలక్ష్మీ, కోఆప్షన్ నెంబరు ఖాదర్ భాషా, ప్రముఖ బీజేపీ నాయకులు, రైల్వే అధికారులు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీపీఆర్‌ను కలిసిన 53వ డివిజన్ కార్పొరేటర్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** నెల్లూరు సిటీ వైఎస్సార్‌సీపీ 53వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సుజాత, ఆమె భర్త అశోక్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా వీపీఆర్ ఇంటికి చేరుకున్న ఆమె వేమిరెడ్డితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తాను వీపీఆర్‌తోనే నడుస్తానని స్పష్టం చేశారు. తన వైఎస్సార్‌సీపీ క్యాడర్ అంతా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంటే పయనిస్తామని అన్నారు.

## విద్యుత్ ఏఈకి వినతిపత్రం అందించిన కరేడు రైతులు



**ఉలవపాడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం కరేడు రైతులు విద్యుత్ సరఫరా ఉదయాన్నే విద్యుత్ సరఫరా ఇవ్వాలని కరేడు రైతులు ఉలవపాడు విద్యుత్ శాఖ ఏఈ పి.శ్రీనివాసులుకు వినతిపత్రం సోమవారం అందజేశారు. ఇది వరకు కరేడు రైతులకు తెల్లవారుజామున ఐదు గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండేదని ఇప్పుడు 9 గంటల నుంచి 6గంటల వరకు విద్యుత్ సరఫరా ఇస్తున్నారని దీంతో రైతులు నష్టపోతున్నామని ఆ వినతి పత్రంలో రైతులు తెలిపారు. గతంలో లాగా విద్యుత్ సరఫరా అందిస్తే మధ్యాహ్నం నుండి తమ పొలాల్లో ఉన్న ఆకు కూరలు, కూరగాయలు తీయటానికి వీలుగా ఉంటుందని, తమ వ్యాపారాలు కూడా చేసుకోవడానికి వీలుగా ఉంటుందని పాత పద్దతిలోనే విద్యుత్ సరఫరా అందించాలని వారు కోరారు. ఎండలు పెరిగే కొద్ది తమ పొలాల్లో నీరు ఆవిరైపోతుందని వారు తెలిపారు. వెంటనే స్పందించి ఏఈ శ్రీనివాసరావు ఉన్నత అధికా రులతో మాట్లాడతామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్టా బంగారురెడ్డి, చిట్టా సుబ్బారెడ్డి, కొక్కిలి గడ్డ కృష్ణారావు, చిట్టా ఏడుకొండలు, ద్వారం సోమశేఖర్, చిట్టా కొండయ్య, చిట్టా రాఘ వరెడ్డి, పెద్దనబోయిన కిషోర్, కన్న శ్రీను, పెళ్లిబోయిన వెంకటరెడ్డి, చిట్టా కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టిక్కర్ల వేసుకుంటున్న జనగ్‌ని సాగనంపాలి

**నెల్లూరు ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-వైద్యం** కేంద్రప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై తన ఫోటోలను పెట్టుకుని రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర మోర్చాల ఇన్‌చార్జ్ పుట్టేటి సురేంద్రరెడ్డి అన్నాడు. సోమవారం నగరంలోని తడికల బజారు సెంటర్ నుంచి బీజేపీ చేపట్టిన ప్రజాపోరుయాత్రని కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సురేంద్రరెడ్డి మాట్లాడుతూ పేదప్రజల పక్షపాతి ప్రధాని నరేంద్రమోదీ అన్నాడు. మోదీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సైతం జగన్ తినేస్తున్నాడని ఆయన ఆరోపించాడు. రాష్ట్ర నిర్లక్ష్యంతో పేదలు నిరుపేదలుగా తయారు అవుతున్నారని మండిపడ్డాడు. పేదలకు అందించాల్సిన బియ్యం సైతం అందించకుండా రాష్ట్రాలని దాటించేస్తున్నాడని విమర్శించాడు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పేదప్రజల ఆరోగ్యరక్ష కార్యక్రమాన్ని తన స్టిక్కర్లదనే కారణంతోనే పేదల నమోదు ప్రక్రియ తద్వారా దేశవ్యాప్త ఐదులక్షల వరకు దేశంలో ఎక్కడైనా వైద్యం చేసుకునే అవకాశం పేదలకు అందించలేదన్నాడు. నగరంలో ప్రధానమంత్రి ఆవాసయోజన పథకం కింద 40వేలు ఇళ్ళు నిర్మాణం పూర్తయినా జగన్ ఆయన పార్టీ రంగులు వేసుకుని ఇళ్ళను లబ్దిదారులకు అందించేలేదన్నాడు. విశ్వకర్మ యోజన పథకం భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగకరంగా ఉందని, అందరూ ఆ పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించాడు. ఈ పథకాల్లో స్టిక్కర్ పులి తనపాత్ర ఏమీ లేదని, పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించటం లేదన్నాడు. ఈ కార్యక్రమంలో ప్రాంత అధ్యక్షుడు కే ఆదినారాయణ, రాష్ట్ర బీజేపీ నాయకుడు పి శ్రీనివాసులు, సుబ్బారావు, బైరి శ్రీనివాసులు, హర్షవర్ధన్, పేటేటి భాస్కర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**సైదాపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్ధులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. మండల పరిధిలోని మలిచేడు, తలుపూరు, కలిచేడు గ్రామాల్లో రెండో విడతగా ప్రజాపోరు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని, అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శి ఎస్‌కే చాంద్‌కాశీం, నాయకులు వెంకటరమణనాయుడు, శోభన్‌బాబు, సరస్వతమ్మ, వెంకటరమణమ్మ, శ్రావణి, శివ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన,టిడిపి వస్తే వాలెటీర్ వ్యవస్త ఉండదు;మేకపాటి.



**కలిగిరి, పిబ్రవరి26, ప్రభాతవార్త;** తెలుగుదేశం, జనసేన పాలన వస్తే వాలెంటీర్, సచివాలయ వ్యవస్త రద్దు చేస్తారని వైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాలరెడ్డి తెలిపారు. సోమవారం నియోజకవర్గంలోని కలిగిరిమండలంలో ని పోలంపాడు, వీరారెడ్డిపాళెం,ఏపినాపి, రావుకొల్లు గ్రామాలలో ప్రజాసంకల్పయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన మేకపాటికి ప్రజలు,మహిళలనుండి అపూర్వ స్వాగతం లబించింది.గ్రామాలకు వచ్చిన నేతలకు ప్రజలకు మేళతాళాలు బాణాచంచాలు, పూలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దేశంలోనే ప్రప్రథమంగా ప్రజలకు ఉపయోగపడే సచివాలయ, వాలెంటీరు వ్యవస్తను తీసుకు వచ్చి ప్రజలకు ఇళ్లవద్దకే ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నారన్నారు.దీనితో ప్రజల కష్టాలు తీరుతున్నాయన్నారు. అయితే దీనివల్ల ఉపయోగంలేదని టిడిపి ,జనసేన పార్టీలు బావిస్తున్నాయన్నారు. వాలెంటీరు, సచివాలయ వ్యవస్త వల్ల ప్రభుత్వ సొమ్ము కర్చు అవున్నాయనివారు అదికారంలోకి వస్తే సయివాలయ వ్యవస్తను రద్దు చేస్తారన్నారు.సచివాలయ వవస్త ఉంచాలావద్దాని ప్రజల్ని అడగడంతో సచివాలయ వ్యవస్త తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రజలనుండి స్పందన వచ్చింది. అనంతరం మేకపాటి మాట్లాడు తూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందాలన్నా,ప్రజలకు మేలు జరగాలన్నా మరలా ప్యాను గుర్తుకు ఓటువేసి వచ్చేఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని మరలా ముక్యమంత్రిని చేసురోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేకపాటి అబినవరెడ్డి,జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి, చేరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి,బొల్లినేని వెంకట సత్యంనరిశింహారెడ్డి కోట కిషోర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని ప్రారంభించిన బిజెపి నేతలు



**కావలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం నాడు వర్చువల్‌గా అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకంలో భాగంగా 554 రైల్వే స్టేషన్ల పునరుద్దీకరణ, 1500 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌లు ప్రారంభించడం జరిగిందని బిజెపి నేతలు తెలిపారు. కావలి ముసునూరు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి శిలాఫలకాన్ని బిజెపి నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యంలు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా అన్ని డివిజన్లలో అండర్ పాస్‌లను, రైల్వే ఓవర్ బ్రిడ్జిలను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించడం ఎంతైనా అభినందనీయమన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలో దాదాపు మరో 36 అండర్ పాస్ బ్రిడ్జిలు ప్రారంభానికి నోచుకున్నాయన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు అంచిపాక కమల, పరుసు వెంకటేశ్వర్లు, బచ్చు లక్ష్మిప్రసన్న, మందా కిరణ్‌కుమార్, నూకసాని శ్రీనివాసులు, మామిడి వెంకటేశ్వర్లు, కోడూరు మురళి, మందా శ్రీనివాసులు, వాయిగండ్ల సుధీర్, ముంగమూరు వెంకటరెడ్డి, తిరుపతిస్వామి, కటకం మనోజ్‌కుమార్, పట్టణ పదాధికారులు, జిల్లా పదాధికారులు, కార్యకర్తలు, రైల్వే అధికారులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## 28న పురుషుల కబడ్డీ జట్టు ఎంపికలు

**కావలి రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** పురుషుల నెల్లూరు జిల్లా సీనియర్ కబడ్డీ జట్టు ఎంపికలు ఈ నెల 28వ తేది శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలోని మినీ స్టేడియంలో జరుగుతాయని ఉమ్మడి నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్, అధ్యక్షులు గద్దె వెంకటేశ్వర్లు, కార్యదర్శి వాయిల శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి రామిశెట్టి కృష్ణమూర్తిలు తెలిపారు. ఈ ఎంపికల కోసం వచ్చే క్రీడాకారులు 85 కేజిలు బరువు లోపు వుండాలని తెలిపారు. ఈ నెల 28వ తేది మధ్యాహ్నం 3 గంటలకు క్రీడాకారులు రిపోర్టు చేయాలని తెలిపారు. ఎంపికైన జట్టు విశాఖలో నిర్వహించే 70వ సీనియర్ కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొంటుందని తెలిపారు. వివరాలకు 9440503548,9298950860 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## మాడభూషి కృష్ణమాచారి ట్రస్ట్ తరపున ఉపాధ్యాయులకు సన్మానం




**అల్లూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** అల్లూరు రామకృష్ణ కళాశాలలో సోమవారం మాడభూషి కృష్ణమాచారి మెమోరియల్ ట్రస్ట్ తరపున బెస్ట్ టీచర్స్ అవార్డు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు కొప్పు శ్రీనివాసులు ఆధ్వర్యంలో బెస్ట్ టీచర్స్ అవార్డు కింద వల్లెపు శ్రీనివాసులు, కోకల శ్రీధర్‌రావులకు 20 వేల రూపాయల నగదు,జ్ఞాపికలు అందజేసి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సన్మానగ్రహితులు మాడభూషి కృష్ణమాచారి ట్రస్ట్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి హరి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, సిద్దార్ద హైస్కూలు కరస్పాండెంట్ హనుమాచార్యులు, ఎంపిపి హైస్కూలు హెడ్మాస్టర్ ఎన్.మల్లికార్జున, మాడభూషి ట్రస్ట్ సభ్యులు, సామాజిక కార్యకర్త డి.వి.బ్రహ్మానందరావు, రామకృష్ణ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాపూరులో వైసిపిలో చేరిన పలువురు యువకులు



**రాపూరు,ఫిబ్రవరి26ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులో సోమవారం పలువురు యువకులు వైసిపిలో చేరారు. వైసిపి యువ నాయకుడుగుండు బాస్కర్,మాలేపాటి చరణ్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు వైసిపి కండువా కప్పుకున్నారు.నూతనంగా పార్టీలోకి చేరినవారికి వెంకటగిరి నియోజకవర్గం వైసిపి నేత,నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మేనమామ మేడా సునీల్ కుమార్‌రెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు రానున్న ఎన్నికలలో ఉత్సాహంగా పనిచేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి,సంక్షేమ పదకాల నుప్రజలకు వివరించి,ప్రజలందరూ వైసిపికి ఓట్లు వేచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పార్టీలో చేరిన యువతకు పార్టీలో సముచిత స్ధానం వుంటుందని ఈ సందర్భంగా మేడా సునీల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలజెసిఎస్ ఇన్‌చార్జ్ దందోలు నారాయణ రెడ్డి,వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచల రెడ్డి, తిరుపతి జిల్లా,వైసిపి ముస్లీం,మైనారిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ ఖాధర్ భాషా, రాపూరు సచివాలయం కన్వీనర్‌లు మాదమాల పిచ్చిరెడ్డి,డమ్మాయి రమణయ్య, వైసిపి నేతలు గుండు రాఘవయ్య, బండి రత్నాకర్ రెడ్డి, ఏటూరు మురళీమోహన్ రెడ్డి,పిట్టబోయిన వెంకటసుబ్బయ్య, గౌస్‌ఫీర్, బాబు, బోజ్జనపల్లి పంచాయితీ నాయకులు పుట్టంరెడ్డి కృష్ణా రెడ్డి,తాటిబోయిన పోలయ్య,రేవూరు వరబాబు, రాపూరు యువత ఏటూరు సాయి సందీప్ రెడ్డి, షేక్ సిద్దిక్,షేక్ అబ్దుల్ తదితరులున్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్‌లో శారదమ్మ 7వ వర్ధంతి



**అల్లూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** దేవిరెడ్డి శారదమ్మ 7వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం డిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ నందు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా శారదమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరంలో కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవిరెడ్డి కుటుంబీకులు శారదమ్మ పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్య, వైద్యం, వృత్తి నైపుణ్యత, ఫంక్షన్ హాలు వంటివి పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ విధంగా పేద ప్రజలకు సహాయం చేయడం పట్ల దేవిరెడ్డి కుటుంబీకుల్ని అభినందించారు.ఈ రక్తదాన శిబిరంలో రెడ్‌క్రాస్ ద్వారా 90 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరధరామిరెడ్డి, బీద గిరిధర్, రెడ్‌క్రాస్ మెడికల్ ఆఫీసర్ వేములయ్య, ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ జెట్టి రమేష్, ప్రిన్సిపాల్ శ్రీలతాచౌదరి, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ రామచంద్రరావు, ట్రస్ట్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, దేవిరెడ్డి కుటుంబీకుల అభిమానులు పాల్గొన్నారు.

## పదోతరగతి బిసి హాస్టల్ విద్యార్దులపై ప్రత్యేక దృష్టి



**బుచ్చి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** బిసి బాలుర,బాలికల హాస్టల్స్‌లో పదోతరగతి విద్యార్దులు నూరు శాతం ఫలితాలు సాధించేందుకు పూర్తి స్దాయిలో కృషి చేస్తున్నట్లు ఎబిసిడబ్ల్యూ శ్రీదేవి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని బిసి బాలుర హాస్టల్-1 ను ఆమె పరిశీలించారు.అక్కడ పదోతరగతి విద్యార్దులతో మాట్లాడారు.గతంలో బిసి బాలుర హాస్టల్ విద్యార్దులు మంచి ఫలితాలు సాధించారని ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆమె సూచించారు. ఆత్మకూరు డివిజన్ పరిధిలో మొత్తం 155 మంది బాలురు,బాలికలు పదోతరగతి పరీక్షలు వ్రాస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్దులకు పూర్తి స్దాయిలో హెల్త్ చెకప్ చేయిస్తున్నట్లు ఆమె తెలిపారు. కేవలం పాసు మార్కులు కాకుండా ర్యాంకులు సాధించాలని ఆమె కోరారు. విద్యార్దులు ఇష్టపూర్వకంగా చదవాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆమె సూచించారు. బిసి హాస్టల్ పరిసరాలు, విద్యార్దులకు వడ్డిస్తున్న బోజనం చూసి ఆమె హాస్టల్ వార్డన్ రమణయ్యను అభినందించారు.ఈకార్యక్రమంలో ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

## మా గ్రామాలు మీ వెంటే



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** తామంతా వేమిరెడ్డి వెంటే నడుస్తామని పలు గ్రామాల ప్రజలు ఆయన నివాసంలో కలిసి వారి మద్దతు తెలిపారు. లేగుంటపాడు, జమ్మిపాలెం, సీతారామపురం, మోడేగుంట గ్రామస్తులు మర్యాదపూర్వకంగా వేమిరెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. వారి గ్రామాల్లో వేమిరెడ్డి సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించింది ఆయనకు గుర్తు చేసి వేమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మా గ్రామాల్లో ఇంత అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మీ వెంటే మేముంటామంటూ తెలిపారు. ఈసందర్భంగా శరత్‌కుమార్‌రెడ్డి, శివారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, శశిధర్‌రెడ్డి, దాసరి మురళి, దాసరి విజయభాస్కర్, దేశ్ పాండే, వెంకయ్య, మల్లిఖార్జున్, వెంకటరమణయ్య ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్వీపాలెంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**బిట్రగుంట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** బోగోలు మండలం ఎస్వీపాళెం పంచాయతీలోని శ్రీ వెంకటేశ్వం పాళెంలో సోమవారం రామాలయంలో జరిగిన పలు విగ్రహాల, ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట మండల వైసిపి నేతలు వున్నారు.

## కాకర్ల సురేష్ గెలుపు కోసం కృషి చేస్తా

**వరికుంటపాడు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త** : ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయునున్న కాకర్ల సురేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తామనీ మండల తెలుగుదేశం పార్టీ నేత పేరం సుధాకర్‌రెడ్డి అన్నారు.సోమవారం ప్రభాతవార్త తో మాట్లాడుతూ తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు,యువనాయకుడు నారా లోకే ష్ అడుగుజాడల్లో నడుస్తూ ఉదయగిరి నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార క్రమాలను నిర్వహిస్తు,ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన కాకర్ల సురేష్ ను రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెటిపించేందుకు తమ శాయశక్తుల కృషి చేస్తానన్నారు.కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు అనేక విధాలుగా ఆదుకుంటున్నారనీ అలాంటి వ్యక్తి ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఉదయగిరి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేస్తారనీ కొనియాడారు.తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఆరు రకాల గ్యారెంటీ లు అమలు చేసి,ప్రజలకు నిత్యం కాకర్ల సురేష్ అందుబాటులో ఉంటారనీ కాబట్టి మండలంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కష్టపడి రానున్న ఎన్నికల్లో కాకర్ల సురేష్ ను గెలిపించాలనీ కొరారు.

## ముస్లింల సంక్షేమానికి టీడీపీలేనే పెద్ద పీట



**కోవూరు,ఫిబ్రవరి26 ప్రభాతవార్త** :రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ముస్లింల సంక్షేమానికి కూడా పెద్ద పీట వేయడం జరిగిందని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరులోని మసీదు వీధి ప్రాంతంలో సోమవారం నిర్వహించిన ప్రతిఅడుగు ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంత ముస్లిం యువత పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు బాలరవి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మైనార్టీ నేత సాధిక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరందరినీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ముస్లింలకు రంజాన్ తోఫా, హజ్‌కు వెళ్లే వారికి ఖర్చు మొత్తం భరించడమే కాకుండా షాదీమంజిల్ ఏర్పాటు చేయడం, రంజాన్ పర్వదిన విషయంలో మసీదులకు మరమ్మతులు, వెల్ల వేసేందుకు నిధులు కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నాలుగేళ్ల పాలనలో ముస్లింల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో షాదీ మంజిల్ నిర్మాణం చేపడితే ప్రస్తుతం వాటికి మరమ్మతులు కూడా చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. పార్టీలో చేరిన ముస్లిం యువతకు ఈ సందర్భంగా భరోసా ఇస్తున్నామని, టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, డాక్టర్ బాలరవి, తదితరులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు శివప్రసాద్‌రెడ్డి, సూరిశెట్టి శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్, ఉయ్యూరు వేణు, రవికుమార్, జహంగీర్, కొండయ్య, కృష్ణచైతన్య, మసూద్, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## హర్ ఘర్ జల్ గ్రామంగా లేగుంటపాడు



**కోవూరు,ఫిబ్రవరి26 ప్రభాతవార్త** : కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో జలజీవన్ మిషన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ అన్నారు. స్థానిక సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలతో సోమవారం ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఇంటికి సురక్షితమైన నీరు అందించాలన్నదే ఈ పథకం యొక్క ప్రధాన ఆశయమన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని 182 గ్రామాల్లో జలజీవన్ మిషన్ పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇటువంటి పథకాలు పూర్తిస్థాయిలో విజయవంతం అవుతాయన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో ఈ పనులు నూరుశాతం పూర్తికావడం జరిగిందని, హర్ ఘర్ జల్ కింద ఈ గ్రామంలో నూరుశాతం ఈ పనులు పూర్తికావడం జరిగిందన్నారు. ఈ కార్యమ్రంలో సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు జగదీష్, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

## టీడీపీ నేతకు చేజర్ల నివాళులు



**కోవూరు,ఫిబ్రవరి26 ప్రభాతవార్త** : కోవూరు పంచాయతీ పరిధిలోని తూర్పు అరుంధతీవాడలో నివాసం ఉంటున్న టీడీపీ నాయకురాలు జి. సుబ్బమ్మ సోమవారం మృతిచెందారు. ఈ మేరకు ఆమె పార్థివదేహానికి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవికుమార్, విజయ్, తదితరులు ఉన్నారు.

## పల్స్ పోలియో చుక్కలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు,ఫిబ్రవరి26 ప్రభాతవార్త** :కోవూరు మండలంలో మార్చి నెల 3వ తేది నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యమ్రాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేసేలా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా , అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డాక్టర్ నిరంజన్ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పల్స్ పోలియో కార్యక్రమంపై సిబ్బందికి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా ఈ పోలియో చుక్కలు వేయాలన్నారు. నూరుశాతం ఈ పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు, తదితరులు ఉన్నారు.

## బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన వంశీధర్‌రెడ్డి

**నెల్లూరు ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని స్టోన్‌హౌస్‌పేట అరుణాచలం వీధిలో పైడిమాని ఆదినారాయణ ఏర్పాటుచేసిన భారతీయ జనతాపార్టీ మండల కార్యాలయాన్ని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించాడు. అనంతరం రాష్ట్రమోర్చాల అధ్యక్షుడు పుట్టేటి సురేంద్రరెడ్డి జ్యోతిప్రజ్వలన గావించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యాలయ ముఖ్యోద్దేశ్యం వైసీపీ పార్టీ చేస్తున్న అరాచకాలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే సమయంలో ప్రధాని నరేంద్రమోదీ చేసిన సేవా కార్యక్రమాలను ప్రజలకు సంపూర్ణంగా వివరిస్తామన్నారు. ఈ ప్రారంభోత్సవంలో మిడతల రమేష్, పోట్లూరు శ్రీనివాసులు, సుబ్బారావు, రత్నంనాయుడు, నరాల సుబ్బారెడ్డి, సుధీర్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి26 ప్రభాతవార్త** :ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక రంగంలో వస్తున్న నూతన మార్పులపై ప్రత్యేక అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం గూగుల్ క్లౌడ్ స్టడీ జామ్స్ అవగాహన సదస్సు ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టేలా విద్యార్థులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గూగుల్ కంపెనీ ద్వారా వచ్చిన బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, విభాగాధిపతులు డాక్టర్ వి.గాయత్రి, డాక్టర్ పి. నాగేంద్రకుమార్, డాక్టర్ టి. సాయిప్రసాద్‌రెడ్డి, డాక్టర్ ఆర్. రజని, తదితరులు ఉన్నారు.

## బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీపై ప్రజల్లో అవగాహన



**కోవూరు,ఫిబ్రవరి26 ప్రభాతవార్త** : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ పథకాలపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలో మసీదు వీధి, రాళ్ల మిట్ట తదితర ప్రాంతాల్లో సోమవారం 111వ రోజు ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఈ పథకాలపై అవగాహన కల్పించే కార్యమ్రాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రాష్ట్రానికి సమర్థుడైన నేత ముఖ్యమంత్రిగా అవసరమన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు మంగళం పాడడమే కాకుండా పాదయాత్రలో ప్రజలకు వచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. కోవూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే , తన అనుచరులు పూర్తిగా నాశనం చేశారన్నారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా రూ. 5 వేలు ఇచ్చి వారి బంగారు భవిష్యత్తును వలంటీర్ వ్యవస్థ ద్వారా నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రజలు ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను పూర్తిగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ జనసేనచ ప్రభుత్వం తప్పక అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, డాక్టర్ బాలరవి, టీడీపీ నేతలు శివప్రసాద్‌రెడ్డి, సూరిశెట్టి శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్, ఉయ్యూరు వేణు, రవికుమార్, జహంగీర్, కొండయ్య, కృష్ణచైతన్య, మసూద్, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి ప్రాంగణంలో పారిశుద్ధ్యం అధ్వాన్నం



**బుచ్చి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి,వంశీదర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.జొన్నవాడలోని కామాక్షమ్మ తల్లి ఆలయం ప్రాంగణం పక్కనే వున్న మరుగుదొడ్లు, మంచి నీటి కుళాయిలను ,ఆలయ పరిశరాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వంశీదర్‌రెడ్డి మాట్లాడుతు జొన్నవాడ దేవస్థానంకు సంబందించి మరుగుదొడ్ల పోటోలను ఒ వ్యక్తి ఉత్తరాయడం జరిగిందని వారు తెలిపారు. మంచినీటి కుళాయిలు దయనీయ స్దితిలో ఉన్నాయి. కనీస వసతులు లేకుండా భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు ముఖ్యంగా స్నానపు గదులకు తలుపులు లేక మరుగుదొడ్లు నీటి సౌకర్యంలేక తీవ్ర అవస్దలు పడుతున్నట్లు ఉత్తరం ద్వారా బిజెపి నాయకులకు తెలియజేయడం జరిగిందని చెప్పారు. ఈ ఆలయానికి దూపదీప నైవేదా ్యలకు ఆలయ నిర్వహణకు దాతలు వ్యవసాయ భూములు గతంలో ఇచ్చారని అదే విధంగా ప్రస్తుతం హుండీల ద్వారా నగదు అదనంగా కొంతమంది భక్తులు భారీ స్దాయిలో విరాళాలు ఇస్తున్నప్పటికి ఈ దేవాలయం పరిస్దితి ఇంత దయనీయంగా ఉండడం ఆవేదనకు గురు చేస్తుందని అన్నారు. ఈదేవాలయం పరిసరాలలో అన్యమతస్దులు మత మార్పిడికి ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిసు ్తన్నట్లు ఆయన తెలిపారు.ఈ సమస్యలన్నిటిపైన ఆలయ ఇఒ గిరికృష్ణ స్పందించి త్వరితగతిన పరిష్కరించాలని లేనిలో నెల్లూరు దేవాదాయశాఖ కార్యాలయం ఎదుట బిజెపి ఆందోళనకు సైతం సిద్దమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిజెపి అధికారప్రతినిధి గంజాం పెంచలప్రసాద్,కిసాన్‌మోర్చ జిల్లా అద్యక్షులు చేవూరు వినయ్‌నారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లి పెంచలయ్య, సన్నపురెడ్డి అంకిరెడ్డి, మైనార్టీమోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు షేక్,ఖాసిం,ఓబిసి మోర్చ జిల్లా ఆర్‌టిఐ సెల్ కన్వీనర్ కీలుకుప్ప శ్రీనివాసులు,బిజెపి నాయకులు మహిమలూరు ప్రవీణ్‌కుమార్, బుచ్చి మండల ఉపాధ్యాక్షులు కోపోలు మస్తానయ్య, యువమోర్చ మండల ఉపాధ్యాక్షులు నిడిగల్లు శ్రీదర్ పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## అక్రమ మైనింగ్ తవ్వకాలను ఆపండి



**వరికుంటపాడు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త** : మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామ సమీపంలో కొంత మంది వ్యక్తులు అక్రమంగా మైనింగ్ కోసం తవ్వకాలు జరుపుతున్నారంటూ గ్రామస్తులు సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమములో ఎంపిడిఓ వెంకటకృష్ణకుమారి కి ,డిప్యూటి తహశీల్దార్ చెంచయ్యలకు వినతి పత్రాలను అందజేశారు.తమ గ్రామంలోని సర్వేనెంబర్ 230-1 పి లో 9.50 ఎకరాల విస్తీర్ణంలో అబ్రకం గని ఉందని కొంత మంది ఆ గని పై కన్ను వేసి అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తూ తవ్వకాలు జరుపుతున్నారనీ తెలిపారు.కాబట్టి ఆ అక్రమ మైనింగ్ తవ్వకాలను అడ్డుకొని తమకు ప్రాణాలకు ముప్పు లేకుండా చూడాలనీ గ్రామస్తులు అదికారులను కొరారు.

## జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా సాయిప్రసాద్



**కావలి రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో సభ్యులుగా కావలి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త,న్యాయవాది ఇసకల సాయిప్రసాద్‌ను రెండో సారి జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణ్ నియమించారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ ఈ కమిటీలో కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, ఎస్పీలతో పాటు అఫిషియల్ సభ్యులు వుం టారని తెలిపారు.అట్రాసిటీ కేసులు విచారణ త్వరగా పూర్తి చేయా లని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్‌కు పలువురు న్యాయవాదులు,పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## టీడీపీలో చేరిన దామెదర్‌రెడ్డి



**నెల్లూరు ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజనుకి చెందిన ఆరుగుంట దామోదర్‌రెడ్డి (పిచ్చిరెడ్డి), 22వ డివిజను సప్తగిరి కాలనీకి చెందిన కలపాటి జయంతిరెడ్డిలు వారి మిత్రబృందం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు 18ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు రూ.1800వందలు నేరుగా ఇంటికే చేరుతాయని, తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకు ఏడాదికి రూ.15వేలు అందుతాయని, ప్రతిఏడాది ప్రతిఇంటికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తారని, ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణమని తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ జనసేన పార్టీల కలయికతో పెద్దఎత్తున చేరికలు ఉండబోతున్నాయని శ్రీధర్‌రెడ్డి అన్నాడు. రాష్ట్రంలో టీడీపీ జనసేనల కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నాడు. చేజర్ల మహేష్, దారా మల్లి, ఖాదర్‌బాషా, రవీం ద్రారెడ్డి, దిలీప్‌రెడ్డి, డేవిడ్ రాజా, నాటకరాణి నవీన్, పోతురాజు రవి, శ్రీనివాసులు, వెంకటేష్, విజయ్‌కు మార్, కట్టా సులోచన, సముద్రాల ప్రశాంతి, సాయిబాబా, కోటిరెడ్డి, యానాదిరెడ్డి, అల్లం లక్ష్మి, పిఎస్‌ఆర్ సాంబయ్య, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లేక పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి



**నెల్లూరు ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపట్టకపోవడంతో పిల్లల భవిష్యత్తు అంధకారంలో మగ్గిపోతోందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, నగర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ మండిపడ్డాడు. సోమవారం నగరంలోని 7వ డివిజనులో బాబుష్యూరిటీ -భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, శెట్టిగుంట రోడ్డులో ఉన్న వెంగమాంబ పేరంటాలు దేవస్థానంలో ప్రత్యేకపూజలు చేశాడు. ఆ డివిజను నాయకులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఒక్కఛాన్స్ ఇచ్చిన వాళ్ళే ప్రస్తుతం రాష్ట్రంలో సాగుతున్న అరాచకపాలనను చూసి బాధపడుతున్నారన్నాడు. అభివృద్ధి అంటే అర్థం తెలియని వాళ్ళకి అధికారం ఇస్తే ప్రజా జీవనం అస్తవ్యస్తమౌతుందన్నాడు. రాష్ట్రాభివృద్ధి సాధించాలన్నా, ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నా చంద్రబాబునాయుడు సీఎం కావాలన్నాడు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండాపోయిందని ఆయన ఆరోపించాడు. వేల ఏళ్ళ క్రితం రాజులు పరిపా లించారని, అప్పట్లో వాళ్ళు పన్నులు కట్టించుకుని వాటితో ఆలయాలు, కోటలు కట్టుకున్నారని గుర్తుచేశాడు. అభివృద్ధి లేకపోవడంతో నేడు పేదవాడు పేదవాడుగానే మిగిలిపోతున్నారన్నాడు. అణగారిన వర్గాలు ఇంకా దిగువస్థాయికి చేరుకు న్నాయన్నాడు. అందుకు పరిశ్రమలు లేకపోవడమేనని ఆయన అన్నాడు. పరిశ్రమలు వస్తేనే యువతకి ఉద్యోగాలు వస్తాయని ఆర్థికవేత్తలు చెపుతూనే ఉంటారని తెలిపాడు. వ్యాపారాలు ప్రశాంతంగా చేసుకుంటేనే ప్రభుత్వం కూడా ఖజానా నిండుతుందని చెప్పాడు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వచ్చాయని ఆయన గుర్తుచేశాడు. పరిశ్రమలు లేవు కాబట్టి ప్రభుత్వ ఖజానాలో కూడా ఖాళీ అయిపోయిందన్నాడు. మరలా ప్రభుత్వం ఖజానా నిండాలన్నా, పేదలు ఆర్థికంగా ఎదగాలన్నా చంద్రబాబు సీఎం కావాలన్నాడు. ఆ ప్రాంత డివిజను నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిపోయిన అనిల్



**నెల్లూరు ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ అధికారంలోకి వస్తే ఆయన భరతం ఎక్కడ పడతారోనని నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ నర్సారావుపేట పారిపోయాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఏద్దేవాచేశాడు. సోమవారం నగరంలోని 15వ డివిజన్లో పలు ప్రాంతాల్లో శ్రీనివాసులురెడ్డి ఇంటింటికి వెళ్ళి మాజీమంత్రి పొంగూరు నారాయణని గెలిపించాలని కోరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనిల్ టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయించాడని ఆరోపించాడు. సామాన్యులని బెదిరించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారి పోయిందని ధ్వజమెత్తాడు. అధికారంతో అనిల్ అనేక దౌర్జన్యాలకి పాల్పడ్డాడన్నాడు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తేలేదన్నాడు. నగరం అభివృద్ధి చెందాలంటే నారాయణని గెలిపించుకోవాలని కోటంరెడ్డి అన్నాడు. ఈ కార్యక్రమంలో కేపీ చౌదరి, ఆకుల హనుమంతు, కమ్మ కళ్యాణి, సురేష్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచలబాబుని కలిసిన సురేష్



**నెల్లూరు ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న కాకర్ల సురేష్, సోమవారం నగరంలోని కిసాన్‌నగర్‌లో ఉన్న మాజీ జడ్పీ చైర్మన్ చెంచలబాబుయాదవ్‌ని, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నాకు మద్ధతుగా ఉదయగిరి నియోజకవర్గంలో నా గెలుపుకు కృషి చేయాలని సురేష్ కోరాడు. అందుకు సముఖత వ్యక్తంచేసిన చెంచలబాబుయాదవ్ త్వరలోనే ప్రచారానికి వస్తానని కాకర్లకి హామీఇచ్చాడు.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టకు 50 వేలు విరాళం అందజేసిన పసుపులేటి



**కావలి రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధి 1వ వార్డులోని మద్దూరుపాడు ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టకు పిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ఆధ్వర్యంలో ఆయన సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులకు సోమవారం ఈ నగదును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా పసుపులేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ కమిటీ సభ్యులు ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేయబోతున్నామని విరాళం అందించాలని పసుపులేటి సుధాకర్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి 50 వేల రూపాయలు విరాళం అందించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పసుపులేటి సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్వీపాళెం గ్రామంలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కావ్య



**బిట్రగుంట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** బోగోలు మండలం ఎస్వీపాళెం పంచాయతీలోని వెంకటేశ్వరపాళెం గ్రామంలో సోమవారం శ్రీ సీతా సమేత కోదండరామస్వామి దేవస్థానంలో శ్రీ సీతా సమేత కోదండరామ స్వామి, లక్ష్మణస్వామి, ఆంజనేయస్వామి, విమాన శిఖరం విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తుల ఆహ్వారం మేరకు వచ్చిన ఆయన అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా వుండాలని పాడి పంటలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం



**బిట్రగుంట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సోమవారం వైభవంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభానికి స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టీ చైర్మన్ బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు ట్రస్ట్ నిధులతో దీనిని ఏర్పాటు చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య ఈ కార్యక్రమం కనులపండుగగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన శాంతికళ్యాణంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, స్థానిక వైసిపి నేతలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## సోమేశ్వరాలయంలో సుబ్రమణ్యేశ్వర స్వామి గుడికి భూమి పూజ



**బిట్రగుంట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** బోగోలు మండలం జక్కేపల్లిగూడూరు పంచాయతీలోని పురాతన శ్రీ సోమేశ్వరాలయంలో శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి గుడికి భూమి పూజ నిర్వహించారు. దేవాదాయ శాఖ పరిధిలో వున్న ఈ ఆలయంలో స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ చైర్మన్ బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు గుడిని నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, దేవస్థాన ప్రధాన అర్చకులు ఈపూరు సత్యనారాయణాచార్యులు పాల్గొన్నారు.

**ఉన్నత పాఠశాలలో స్టేజ్ ప్రారంభం...** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నూతనంగా నిర్మించిన స్టేజ్‌ని ట్రస్టీ చైర్మన్ బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు ప్రారంభించారు. అనంతరం కృష్ణకుమార్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో తాను పూర్వ విద్యార్థిగా గడుపుకున్న కాలాన్ని నెమరువేసుకుంటూ అందుకు గుర్తుగా ఈ నిర్మాణాన్ని చేశానని తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాధ్‌ఠాగూర్, ప్లస్ 2 బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా గెలుపు కోసం కృషి చేయండి



**వరికుంటపాడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరోక మారు అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వైకాపా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలో మండల సచివాలయాల కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పోలుబోయిన మల్లికార్జున ఆధ్వర్యంలో కార్య కర్తల సమావేశాన్ని నిర్వహించగా ముఖ్య అతి థిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఆయన తనయు డు, యువనేత మేకపాటి అభినవ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగంరెడ్డిపల్లి గ్రామంలో తెలుగు దేశం పార్టీ నుండి వైకాపా లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందించి, ఎలాంటి వివక్షత చూపకుండా ,ఇచ్చిన ప్రతి హామిని నేరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ని మరోకమారు గెలిపించుకోవాల్సి న భాధ్యత ప్రతి కార్యకర్త ,నాయకులపై ఉందనీ అందుకు అనుగుణంగా రానున్న ఎన్నికల్లో నిబద్ధతతో పని చేసి వైకాపా ను గెలిపించాలనీ కోరారు. జగనన్న ముఖ్యమంత్రి కాకపోతే సంక్షేమ పథకాలు మాయం అవుతాయన్నారు. ఈ కార్యక్రమములో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅ హ్మద్, మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాం నేయు లు, వరికుంటపాడు సర్పంచ్ కొండెపోగు దిలీప్‌కుమార్, జిల్లా ఈసి మెంబర్లు మాగంటి శ్రీనివా సులు, దొంతిరెడ్డి జయసింహారెడ్డి, నేతలు దాసరి యర్రా ఓబయ్య, నేలటూరి నాగరాజు, బంగారుబాబు, బొల్లా మురళి, చెన్నరాయుడు, చెన్నకేశవులు పాల్గొన్నారు.

## వీపీఆర్‌కు మద్దతుగా పోలంరెడ్డి భారీ ర్యాలీ



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆయన తనయుడు, కోవూరు టీడీపీ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్లు, ద్విచక్ర వాహనాలపై నెల్లూరులోని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. అనంతరం ఆయనను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. వీపీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇంట కోలాహలం నెలకొంది. పలువురు నాయకులను వారు వీపీఆర్‌కి పరిచయం చేశారు. అనంతరం వేమిరెడ్డితో పోలంరెడ్డి శ్రీనివాసులు, దినేష్‌రెడ్డి భేటీ అయ్యారు. కోవూరు రాజకీయాలు గురించి చర్చించారు. కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీపీఆర్‌తో భేటీ అయిన సూళ్లూరుపేట టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు టీడీపీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా నెలవల విజయశ్రీని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నెలవల విజయశ్రీ నెల్లూరులోని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసానికి చేరుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విజయశ్రీని వీపీఆర్ ఆశీర్వదించారు. అనంతరం భేటీ సూళ్లూరుపేట రాజకీయ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ సూళ్లూరుపేట ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా గురించి జనసేన నాయకులు స్పందనలో ఫిర్యాదు



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి26, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగట్లేదని గతంలో పేపర్ స్టేట్మెంట్లు ఇచ్చిన పెద్దస్థాయి అధికారులు యంత్రాంగానికి గుర్తుచేస్తూ మినగల్లు ఇసుక రీచ్‌లని విజిట్ చేసిన జనసేన నాయకులు ఈ రోజు కలెక్టర్ అందుబాటులోకి లేకపోవడంలో ఇంచార్జ్ కలెక్టర్, వికాస్‌మర్మత్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు పేపర్లో 1800కోట్లు పైన జేపీ కంపెనీపైన అనే ప్రకటన చూడటంతో చిన్నప్పుడు చదువకున్న రైమ్ గుర్తొచ్చింది. అని వైసీపీ అధికారంలోకి వచ్చిన 4సంవత్సరాల నుండి దాదాపు 40సార్లు ఇసుక అక్రమ రవాణా దోపిడికి గురవుతుందని పలుమార్లు విన్నవించినా అధికారులు చోద్యం చూస్తున్నారు. కానీ ఇప్పటికీ స్పందించిన పరిస్థితి లేదు గత వారంలో పెద్దస్థాయి అధికారులు జిల్లాలో ఇసుక దోపిడి జరగడంలేదని ప్రకటించడంతో మినగలు రీచ్‌ని విసిట్ చేయగా ఒక ప్రదేశానికి జియో టాగింగ్ ఉందని తెలపగా నాలుగు నాలుగు పెద్దపెద్ద ట్రైన్లతో 20టక్కులు, దాదాపుగా 40,50ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక రవాణా తొవ్వి తరలిస్తున్నారు. మరొక సారి చాన్స్ ఇస్తే ఈ సారీ వైసీపీ ప్రభుత్వం మరింత దోచుకుంటుంది. జరుగుతున్న దోపిడి గురించి గానీ, ప్రజా సంక్షేమాన్ని గురించి గానీ పట్టించుకున్న పరిస్థితి లేదు, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం గెలిచే విధంగా జనసేన తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించి ప్రజాసంక్షేమానికి అందరూ నడుము బిగించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్ట జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కాపు సంక్షేమసేవా జిల్లా అధ్యక్షులుసుధామాధ వ, షాజహాన్, ప్రశాంత్‌గౌడ్, హేమచంద్ర యాదవ్, వర, బన్నీ, మౌనిష్, కేశవ, శ్రీను, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలి



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి26, ప్రభాతవార్త** సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డిఆర్ఓ లవన్న, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిపిఓ సుస్మితతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధప్రాంతాల నుండి వచ్చిన వినతిపత్రాలను ఇన్చార్జి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినప్పుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవానలి సూచించారు. జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. ప్రతి అర్జీ పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉందని, అర్జీదారులు కూడా ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏపిడి సాంబశివారెడ్డి, డిఎంహెచ్వో పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, హౌసింగ్, మెప్మా ఐసిడిఎస్‌పిడిలు నాగరాజు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆదరణే నాకు శ్రీరామరక్ష ...మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



**జలదంకి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మహిళలు ,వృద్దులు ,యువత ఇలా అన్ని వర్గాల వారు చూపిస్తున్న ఆదరణ, ప్రేమే నాకు శ్రీరామ రక్ష అని ఉదయగిరి నియోజకవర్గ వైకపా సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. జలదంకి మండలం కొత్తపాలెంలో సోమవారం సాయంత్రం ఆయన విజయసంకల్ప యాత్ర ను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉత్తర శివారులలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, బాణా సంచా పేళ్లలు, పూల వర్షం మధ్య ప్రచార రథం పై మేకపాటి ముందుకు సాగారు. గ్రామ వీధుల్లో గృహిణులు, గ్రామస్తులు ఆయనను చూసేందుకు బారులు తీరారు. అందరికి అభివాదం చేస్తూ ప్రధాన గ్రామం, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఆయన విజయయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపాళెం వాసుల అభిమానం మరువరానిదని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం తదితర కార్యక్రమాల సందర్భంగా గ్రామానికి విచ్చేసిన తనకు ప్రతిసారి రెట్టించిన ఉత్సాహంతో ఆదరిస్తున్నారనీ హర్షధ్వానాల మధ్య ప్రకటిం చారు. గ్రామంలో ఐదు వందల ఎకరాల ఎండోమెంటు భూముల సమస్య ఉంది, దాదాపు మూడు వందల పై చిలుకు లబ్దిదారులు ఎన్నో ఎళ్లుగా ఆ సమస్య పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారనీ ,రేపు తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం తప్పక సమస్యను పరిష్కారిస్తానని హామి ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్న మన జగనన్నే నని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఎందరో ముఖ్యమంత్రులు వచ్చారు. కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి మడమ తిప్పక హామిలన్ని నేరవేర్చిన ఘనత జగనన్నదేనని స్పష్టం చేశారు. అంతే కాకుండా జగనన్న ఏలుబడిలో ఎవ్వరు సిఫార్సులు లేకుండా నేరుగా లబ్దిదారుల చెంతకు సంక్షేమ పథకాలు చేరడం గొప్ప విషయమనీ తెలియజేశారు. ఈ కార్యక్రమములో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు మేదరమిట్ల శివలీలమ్మ, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డి, నేతలు ఎస్వీ శేషారెడ్డి, ఎరుకలరెడ్డి, మస్తాన్‌రెడ్డి, ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, జి. రమేష్‌రెడ్డి, జి. సుబ్బారెడ్డి, కె. ప్రభాక ర్‌రెడ్డి ,రావి ప్రసాద్ నాయుడు, తమ్మినేని సతీష్‌బాబు, ఢాకా గోపాల్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుఒంగోలు రాఘవేంద్ర, శ్రీనివాసులురెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్‌ఓని కలిసిన ఏపీజీడబ్ల్యూఎస్‌హెచ్‌ఎస్ నేతలు



నెల్లూరు ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-వైద్యం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని డీఎంహెచ్‌ఓ ఛాంబర్లో, నూతనంగా ఎన్నిక అయిన ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు, సచివాలయం హెల్త్ సెక్రెటరీలు నెల్లూరుజిల్లా కార్యవర్గం జిల్లా అధ్యక్షుడు కే ఉమా, కార్యదర్శి రాధా అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్యని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి, పూల బొక్కేని అందచేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజని, అపర్ణ, జి శీనమ్మ, పి నాగేశ్వరి, బి కవిత,. ఆర్గనైజింగ్ కార్యదర్శి చాముండేశ్వరి, సంయుక్త కార్యదర్శులు వై జ్యోతి, సుభాషిణి, ఎం సరిత, జి ఉమాదేవి, భవానీ, జిల్లా కోశాధికారి ఎం అమరావతిలు, ఏపీఎన్‌జీఓస్ అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు, ఉపాధ్యక్షురాలు కరుణమ్మ, నగర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సాయి, రాంకిషోర్‌లు పాల్గొన్నారు.

## వీపీఆర్ వెంటే మేము- జొన్నవాడ ఆలయ చైర్మన్ దంపతులు



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వీడి వేమిరెడ్డితో మా ప్రయాణం సాగుతుందని జొన్నవాడ ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం దంపతులు తెలిపారు. ఇటీవల జొన్నవాడ ఆలయ చైర్మన్ పదవికి రాజీనామ చేసి మర్యాదపూర్వకంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులను కలిశారు. వేమిరెడ్డి లాంటి మంచి వ్యక్తితో మా ప్రయాణం కొనసాగుతుందని జొన్నవాడ ఆలయ మాజీ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం దంపతులు తెలిపారు. నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులను జొన్నవాడ కామాక్షితాయి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు.

## మహిళల పేరు మీదే రిజిస్ట్రేషన్ పట్టాలు



**కోవూరు, ఫిబ్రవరి26 ప్రభాతవార్త** :రాష్ట్రంలో 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఎటువంటి లింక్ డాక్యుమెంట్స్ అవసరం లేకుండానే రిజిస్ట్రేషన్ చేసి మహిళల పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేసి వారికి పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం కోవూరు మండలానికి సంబంధించి 1660 మంది లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ చేయించి పత్రాలను వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కచెల్లెమ్మలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సొంతింటి కల నెరవేర్చేలా చర్యలు తీసుకుంటుంటే చంద్రబాబు నాయుడు అడ్డుకుని కోర్టులో కేసులు వేయడం జరిగిందన్నారు. ఈ కారణంగానే ఈ పట్టాలు పంపిణీ ఆలస్యం కావడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించాలంటే 15 నుంచి 25 వేల వరకు ఖర్చు అవుతుందని, ఒక్క రూపాయి కూడా లబ్దిదారులు డబ్బులు ఖర్చు పెట్టకుండా ప్రభుత్వమే ఖర్చులు భరించి డాక్యుమెంట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఒకవైపు రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా మానిఫెస్టోలో చెప్పిన విధంగా హామీలను అమలు పరచడమే కాకుండా 33 పథకాలను ప్రవేశపెట్టి వలంటీర్ , సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో పింఛన్ పొందాలంటే గంటల తరబడి పంచాయతీ కార్యాలయంలో వేచి ఉండేవారని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా వేకువజామునే ఇంటికి వచ్చి తలుపు తట్టి మరీ పింఛన్లు అందజేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిని ఓడించేందుకు తెలుగుదేశం , జనసేన, బీజేపీ ప్రతిపక్షాలు ఉన్నాయని, అయితే ముఖ్యమంత్రికి ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉండడంతో సింహంలా.. సింగిల్‌గానే ఆయన ఎన్నికలకు వస్తున్నారన్నారు. కేవలం ప్రజలపై పెట్టుకున్న నమ్మకంతోనే ముఖ్యమంత్రి ధనవంతులతో , కోటీశ్వరులతో ఎన్నికల యుద్దానికి దిగుతున్నారన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. నేను మీకు పనిచేసి ఉంటే.. నా వల్ల మీరు లబ్ది పొంది ఉంటే నాకు ఓటు వెయ్యండి అని చెప్పిన ఏకైక వ్యక్తి ఆయనే అన్నారు. అసలు అభివృద్ధి చేశాం.. ఓటు అడిగే హక్కు కేవలం వైసీపీకే ఉందన్నారు. టీడీపీ, జనసేన రానున్న ఎన్నికల్లో ఓటుకు 3 వేలు ఇస్తారని, వాటిని తీసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజలు కూడా పూర్తిగా ఆలోచించి రానున్న ఎన్నికల్లో మీకు లబ్ది చేసింది ఎవరో వారికే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, జుబేర్ బాషా, గ్రామ సర్పంచ్‌లు వై. విజయ, ఎన్. శ్రీవాణి, లక్ష్మీకుమారి, ప్రమీలమ్మ, రమణారెడ్డి, లక్ష్మీనారాయణతో పాటు నేతలు విజయ్‌సేనారెడ్డి, రాజగోపాల్, చిరంజీవి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, గండవరపు వసంత్ కుమార్‌రెడ్డి, కోవూరు తహసీల్దార్ విజయశ్రీ, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఆర్ఐ రమణయ్య, తదితరులు ఉన్నారు.

## అబ్దుల్‌అజీజ్‌ని కలిసిన కాకర్ల



**నెల్లూరు ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-వైద్యం** ఉదయగిరి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న కాకర్ల సురేష్ సోమవారం నగరంలోని హరనాథపురంలో ఉన్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఆయనను శాలువా కప్పి, పూల బొక్కేని అందచేసి సత్కరించాడు. అలాగే ఉదయగిరి నియోజకవర్గ మాజీఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డిని నగరంలోని అరవిందనగర్‌లో ఉన్న విజయరామిరెడ్డి నివాసంలో కంభంని కలిసి ఆయనను శాలువా కప్పి, పూలబొక్కే అందచేసి సన్మానించాడు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో మన నియోజకర్గంలో నాకు తోడుగా ఉంటూ, ఎన్నికల ప్రచారం నిర్వహించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజయరామిరెడ్డిని సురేష్ కోరాడు. అందుకు విజయరామిరెడ్డి సుముఖతను వ్యక్తంచేశాడు.

## మద్యపాన నిషేదంపై మాటతప్పిన జగన్



**నెల్లూరు ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-వైద్యం** జగన్ అధికారంలోకి వస్తానే మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి, 57నెలల్లో మూడుసార్లు మద్యం ధరలను పెంచి మాట తప్పాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ ధ్వజమెత్తాడు. సోమవారం నగరంలోని 51వ డివిజన్లో అరవ వీధిలో అబ్దుల్‌అజీజ్ బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఆయన ఇంటింటికి తిరుగుతూ కర పత్రాలు పంపిణీచేశాడు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ ఈ ఐదేళ్ళలో పాలనలో దాదాపు 2లక్షల కోట్ల నాసిరకం మందు అమ్మి వాటి ద్వాఆర సమకూరిన లక్షలకోట్ల ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్‌కి తీసుకెళ్ళారని ఆరోపించాడు. నాసిరకం మద్యంతాగి 35లక్షలమంది ఆరోగ్యాలు దెబ్బతిని ఆసుపత్రి పాలయ్యారని ఆవేదన వ్యక్తంచేశాడు. నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్‌వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగిపోయాయని వాటి బారినపడి యువత నిర్వీర్యం అయిపోతున్నారన్నాడు. రాబోయే 15ఏళ్ళ మద్యం ఆదాయం తాకట్టుపెట్టి రూ.40వేలకోట్లు అప్పుతెచ్చిన ఘనుడు జనగ్ అని విమర్శించాడు. రాష్ట్రంలో 4లక్షల బెల్టుషాపులు పెట్టించి ప్రజల రక్తామాంసాలతో మద్యం వ్యాపారం చేశాడన్నారు. చిన్నపాటి వ్యాపారాలు కూడా డిజిటల్ చెల్లింపులు జరుగుతుంటే మద్యం దుకాణాల్లో మాత్రం నగదుతో చెల్లింపులు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించాడు. మహిళల మాంగల్యాలు మంట కలవకూడదనుకుంటే జగన్ ఇంటికి పోవాలి చంద్రన్న అధికారంలోకి రావాలని, రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో కమతం ప్రశాంతకుమార్, అవర రాజేష్, రేవతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలు ప్రధాని మోడీ ప్రారంభించడం సంతోషం



**కావలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** దేశ వ్యాప్తంగా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలు వర్చువల్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించడం ఎంతో సంతోషంగా వుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి ముసునూరు టోల్‌ప్లాజా సమీపంలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు పోర్టులు, 11 ఫిషింగ్ హార్బర్లకు కేంద్ర ప్రభుత్వం 50 శాతం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50 శాతం నిధులు కేటాయించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడటం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ అండర్ పాస్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లోని విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, నెల్లూరు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కనమర్లపూడి వెంకట నారాయణ, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.